స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 20 | జూన్ | 2024 | పేజీలు : 8



## బరితెగించిన... భవాని సేన్




భూపాలపల్లి సూర్య ప్రతినిధి (మహాదేవపూర్) జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య : కాలేశ్వరం ఎస్ఐ భవాని సేన్ బరితెగించాడు. తన స్టేషన్ లోనే పనిచేసే మహిళ కానిస్టేబుల్ను సర్వీస్ రివాల్వర్ తో బెదిరించి మిగతా 2లో..

- రివాల్వర్‌తో బెదిరించి మహిళ కానిస్టేబుల్ పై అత్యాచారం
- కాళేశ్వరం ఘటనపై ప్రభుత్వం సీరియస్
- ఎస్ఐ భవాని సేన్‌పై కేసు నమోదు,
- సర్వీస్ నుండి తొలగింపు రిమాండ్‌కు తరలింపు
- గతంలోనూ అసభ్యకర ప్రవర్తన సస్పెన్షన్ వేటు
- ఎస్ఐ తీరుపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్



## రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిపథంలో
# ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 19 (మేజర్ న్యూస్): ములుగు మండలంలోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో మంత్రి సీతక్క చొరవతో 52 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ మిగతా 2లో..

- పిల్లలు తల్లీ తండ్రులకు భారం కాకూడదు
- నిరుద్యోగ యువతీ యువకులకు చక్కటి అవకాశం
- ములుగులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తాం
- రాహుల్ గాంధీ పుట్టిన రోజున జాబ్ మేళా ద్వారా 1500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉంది
- నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన మంత్రి సీతక్క

## నగరంలో పర్యటిస్తున్న మాల్దీవ్స్ దేశానికి చెందిన కౌన్సిల్ సభ్యులు



2 లో

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య



5 లో

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

మాతా, శిశు సంరక్షణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

నూతన మెడికల్ కాలేజీ, హాస్టల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




2 లో

# రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిపథంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలి



మొదటి పేజీ తరువాయి..

దివాకర, జిల్లా ఎస్పీ శభరిష్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఎక్కడ చూసిన నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక కన్న తల్లీ తండ్రులకు భారంగా కాకూడదు అనే ఉద్దేశంతో ఈ యొక్క మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనల్ని గుండెల మీద పెంచి పోషించిన తల్లీ తండ్రులకు ధైర్యంగా మీ కాళ్ళ మీద మీరు నిలబడి ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని, ములుగు వెనకబడిన జిల్లా అని ఎవ్వారి నోట వినపడకూడదు అని ములుగు ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే భాధ్యత నాదని, త్వరలోనే ములుగు జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని మంత్రి సీతక్క అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ శభరిష్ మాట్లాడుతూ మేము నిరుపేద కుటుంబం లో పుట్టిన మా తల్లీ తండ్రులు కష్టపడి మమ్మల్ని చదివించాలని అన్నారు. తల్లీ తండ్రులకు పిల్లలు భారం కాకూడదు అని ఎక్కడ పని చేసిన ఇష్టపడి పని చేయాలని, ఎంత జీతం అని కాకుండా మనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మీ యొక్క అవకాశాలను మెరుగుపర్చుకోవాలని ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మంత్రి వర్యులు సీతక్క కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతూ ఇంతటి గొప్ప కార్యక్రమాల్లో మేము భాగస్వామ్యం కావడం సంతోషమని వారు అన్నారు.-- ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభా



కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్కకాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, ఈ దేశంలో ఉన్న నిరుద్యోగుల పక్షాన కొట్లాడిన నాయకుడు రాహుల్ గాంధీ పుట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ వ్యవస్థ ను నిర్మూలించడం కోసం తన పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజల కోసం గత 10 యేండ్లు గా పోరాటం చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం అనేది రాహుల్ గాంధీ ఉద్దేశం అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, తదితరులు పాల్గొన్నారు



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

జనగామ, జూన్ 19, మేజర్ న్యూస్: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యులు, సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని పసరమడ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల చంపక్ హిల్స్ మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఓపీ బ్లాక్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులు, ప్రసూతి గదులను, లేబర్ వార్డు, ఓబీయూ యూనిట్లను పర్యవేక్షించి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు నిర్లక్ష్య ధోరణిని వీడాలని, పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని అన్నారు. సమయపాలన పాటించాలని, సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించరాదని, పేషెంట్లు గంటల తరబడి క్యూలో వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా ఆన్లైన్ ద్వారా ఓపీ సేవలను మరింతగా పెంచి అందించాలని, పేషెంట్లకు సక్రమంగా వైద్యాన్ని అందించాలని, రక్త నమూనాలను సరైన విధంగా, అధిక సంఖ్యలో సేకరించాలని తెలిపారు. వైద్యశాలలో ఔషధాలు, ఇంజెక్షన్ లు, గ్లూకోజ్ బాటిల్స్, కావలసిన తదితర స్కానింగ్ సామాగ్రి సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మాతా, శిశు సంరక్షణ పట్ల నిర్లక్ష్యం వహించకుండా





అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అలాగే రిజిస్టర్లలో వైద్యులు, సిబ్బంది ఫోన్ నంబర్ లతో సహా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, శుచికరమైన తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఆసుపత్రి లోపల, ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పేషెంట్ అటెండర్ లకు సరిపడా కుర్చీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య, ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గర్భిణీ స్త్రీల ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం మెడికల్ కాలేజీని సందర్శించి, పరిశీలించారు. అన్ని డిపార్ట్మెంట్ల తరగతి గదులను తనిఖీ చేసి, మౌలిక వసతులను కల్పించాలని, ప్రయోగశాలలో సరిపడా ప్రయోగ సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టు సమీపంలో గల నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, హాస్టల్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నాణ్యతతో బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ నిర్మాణ పనులు వేగవంతం చేసి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంసీహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ మధుసూదన్ రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపాల్ రావు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పర్యటి స్తున్న మాల్దీవ్స్ దేశానికి చెందిన కౌన్సిల్ సభ్యులు



హనుమకొండ, జూన్ 19, మేజర్ న్యూస్: వరంగల్ నగరంలో జిడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో చేపట్టి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పరిశీలన క్షేత్ర స్థాయిలో పర్యటన కోసం బుధవారంనగరంలో మాల్దీవ్స్ దేశానికి చెందిన కౌన్సిల్ సభ్యులుపర్యటిం చారు. అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాల ద్వారా అమలు చేస్తున్న వినూత్న అభివృద్ధి పనుల నిర్వహణ తీరును నగర మేయర్ గుండు సుధారాణి , కమిషనర్ అశ్విని తానిజీ వాకడే పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివ రించారు.

# బరితెగించిన... భవాని సేన్...

మొదటి పేజీ తరువాయి..

పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అత్యాచారం సంఘటన వాస్తవమేనని నిర్ధారించారు. కాళేశ్వరం పోలీస్స్టేషన్ ఎస్ఐ భవానిస్పే అత్యాచారం కేసు నమోదు చేయడంతో పాటు ప్రభుత్వం వెంటనే స్పందించి అతన్ని సర్వీస్ నుండి తొలగించింది. అత్యాచారం ఘటన పై బయటకు చెబితే సర్వీస్ రివాల్వర్ తో చంపేస్తానని ఎస్ఐ బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీని కలిసి ఆమె గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిసింది.ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలతో కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు డీఎస్పీలు, సీఐలతో విచారణ చేపట్టారు. దీంతో సదరు ఎస్ఐపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎస్సై భవానీ సేన్ను పోలీస్ కస్టడీలోకి తీసుకొని విచారణ చేపట్టారు. సర్వీస్ రివాల్వర్ను సైతం పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో మరో ముగ్గురు మహిళ కానిస్టేబుళ్ల పై లైంగిక దాడికి పాల్పట్టున్నట్టు తెలిసింది. విచారణ అనంతరం అతనిపై లైంగిక వేధింపులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించినట్లు సమాచారం. గతంలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలోనూ ఓ యువతితో అసభ్యంగా ప్రవర్తించి భవానీసేన్ సస్పెన్షన్కు గురయ్యాడు అయినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించి పోలీస్ శాఖకే మచ్చ తెచ్చేలా ప్రవర్తించిన ఎస్సై భవాని సేన్ ను సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

### కాళేశ్వరం ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్

కాలేశ్వరం పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటనపై మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు రాబోయే రోజుల్లో జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు.

# రాహుల్ గాంధీ పుట్టినరోజు సంబరాలు

### మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్ రావు

ఖానాపూర్ జూన్ 19,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం అశోక్ నగర్లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రదినిధి(మాజీ ఎంపీపీ )తక్కలపల్లి రవీందర్ రావు, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ. 'రాహుల్ గాంధీజీ మీకు పుట్టిన రోజు శుభాకాంక్షలు.మీ పట్టుదల ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చింది. మీరు ఇలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేయాలి.మీకు మంచి ఆరోగ్యం, సంతోషం విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని కోరుకుంటున్నాను' అంటూ






రవీందరావు అన్నారు. అనంతరం కేకు కట్ చేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతు కార్యకర్తలు అందరు విషెస్ తెలిపారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అరునెలలు గడిచాయి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలు నేరవేర్చమని ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం బలంగా బలపరిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రావు (మాజీ ఎంపీపీ )అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏల్ది శ్రీనివాస్ గ్రామ పార్టీ నాయకులు ప్రవీణ్, మోహన్, అనిల్, రాజు, వెంకటేష్,జగన్, వేణుగోపాల్,మునేందర్, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువతకు ఆదర్శప్రాయుడు రాహుల్ గాంధీ

కేసముద్రం,జూన్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మహోన్నత వ్యక్తిత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ యువతకు ఆదర్శప్రాయుడు అని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో బోజవారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు బర్త్ డే కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ ఆయుబ్ ఖాన్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, షేక్ ముజ్జు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ ఖాన్, బానోత్ బాలు నాయక్, ఎండీ రషీద్ ఖాన్,ఎండీ నవాజ్ అహ్మద్,బాదావత్ సుమన్, వెలిశాల కమల్,బానోత్ నరేష్, శ్రీను, ఎండీ అలీం, బోడ విక్కి,విజేందేర్ రెడ్డి, అరుణ్, సేవాల్, రాకేష్, యశ్వంత్,ప్రభు,ఎండి నూరోద్దీన్



తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ

### మండలఅధ్యక్షులు ప్రభాకర్

### యువతకు ఆదర్శంగాఏఐసీసీఅగ్ర నేత రాహుల్ గాంధీ

### డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్

### ఘనంగారాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు

నెల్లికుదురు జూన్ 19 మేజర్ న్యూస్(సూర్య) : మహోన్నత వ్యక్తిత్వం కలిగియువతకుఆదర్శప్రాయంగా నిలుస్తున్నగొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ అనిడిసిసి ఉపాధ్యక్షులుగుగులోతుబాలాజీ నాయక్ మండల అధ్యక్షులు గొల్లప ల్లిప్రభాకర్ గౌడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లోకాం గ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుప్రభాకర్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటే





శ్వర్లు, మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,వైస్ ఎంపీపీ వెంకటేష్ఆధ్వర్యంలో వేరువేరుగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూరాహుల్ గాంధీ యువతకురోల్ మోడల్ అనిఆయన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు.ప్రజలకుఅందించే సేవలలో తనదైన శైలి కనబరుస్తూప్రతి ఒక్కరి క్షేమం కోరే వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్,మైనారిటీ నాయకులు ఎండి మౌలానా,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వరిపెల్లి పూర్ణచందర్,పట్టణ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,గ్రామ శాఖ అధ్యక్షులుబండపల్లి కృష్ణ,గుగులోతు యాకుబ్,మాజీ ఎంపిటిసి నరేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు నాయక్,మద్ది రాజేష్,గంగిడి ఎల్లారెడ్డి,వర్రె అశోక్,ఆకుల కొమురయ్య, దేవేందర్,రవి నాయక్,భూతరాజు శీను,గుండెబోయిన అశోక్,బానోతు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక సీఈవో పోస్టులకు
# దరఖాస్తులు చేసుకోవాలి

### ఏపియం వరదయ్య



నెల్లికుదురుజూన్ 19 మేజర్ న్యూస్(సూర్య): మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ తాత్కాలిక సీఈఓ పోస్టులకుఎఫ్ పి సి షేర్ గలమహిళా వాటాదారుల స్వయంసహాయక సంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎఫ్ పి సి చైర్మన్ కాలేరు రమ,ఏపీఎం వరదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళా రైతు ఉత్పత్తిదారులసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోచైర్మన్ రమ మాట్లాడుతూ గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండిఅగ్రికల్చర్ గ్రాడ్యుయేట్,అగ్రికల్చర్ మార్కెటింగ్,అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్మెంట్,అగ్రికల్చర్ డిప్లమ తత్సమానడిగ్రీ అర్హత కలిగి ఉండాలని అన్నారు.స్వయం సహాయకసంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.వ్యవసాయసంబంధిత పనులపై ఒక సంవత్సర అనుభవం కలిగి ఉండాలనితెలిపారు.ఈ పోస్టుల దరఖాస్తు జూన్ 24వ తేదీ లోపుమయూరి మండల సమాఖ్య కార్యాలయంలో అందజేయాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించిఅర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు



మహబూబాబాద్, రూరల్, జూన్ 19,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను బుధవారం వ్యవసాయశాఖ అధికారులతో కలిసి టౌన్ సీఐ దేవేందర్ తనిఖీలు చేశారు. షాపుల్లో ఉన్న వస్తువులను పరిశీలించి వాటిపై ఉన్న స్టాక్, గడువు తేదీ స్కాన్ చేశారు. రైతులకు షాప్ యజమానులు నాణ్యమైన విత్తనాలు అందించాలని, ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు.

### ఘనంగా రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు

### సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

వెంకటాపురం నూగూరు జూన్ 19, (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 54జన్మదిన వేడుకలను బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశమంతా నాలుగు దిక్కులు తిరిగి కొన్ని వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి చిన్న పెద్ద తేడా లేకుండా ప్రేమను పంచిన నాయకుడు రాహుల్ గాంధి అని కొనియాడారు. ఆయన జన్మదిన సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ భద్రాచలం బీబ్లకు అధ్యక్షులు చిడెం సాంబశివరావు (శివ) యువ నాయకులు బాలస్వామి వేణు నాని కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.



## నీట్ అవకతవకల పై మౌనం వహించడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### విద్యార్థులకు న్యాయం చేయాలి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్



మహబూబాబాద్, రూరల్, జూన్ 19,మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నీటి అవకతవ కలపై విచారణ జరిపాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ అవకతవకలపై ప్రధాని



మోడీ ఎందుకు వహిస్తున్నారన్నారు. దేశంలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే మౌనం వెనుక మతలబు ఎంది అని అన్నారు. బీహార్ గుజరాత్ రాష్ట్రాలలో జరుగుతున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరం అని నేషనల్ టెస్టింగ్ అకాడమీ ఎన్ టి ఏ స్పందించకపోవడం బాధాకరమన్నారు వైద్య విద్యార్థుల, అన్యాయం



అవగతవకలపై ప్రధాని మౌనం విడాలని సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయ విచారణ జరిపించాలని, హర్యానా రాష్ట్రంలో ఒకే రూమ్ లో ఉన్న పదిమంది విద్యార్థులకు ర్యాంకులు రావడం వెనుక పేపర్ లీక్ అయిందా అని అనుమానాలు తలెత్తుతున్నాయి అన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలన్న డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలిపించారు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష రాసిన 1,40,000 మంది విద్యార్థులు పై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రాన్ని గట్టిగా నిలదీయాలని పిలుపునిచ్చారు న్యాయ విచారణ జరిపించేంతవరకు సిపిఐ పోరాటం చేస్తుందన్నారు రేపు కూడా మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న, బానోతు లింగ్యా నాయక్, జలగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

---

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్ జూన్ 19, (సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూదేశమంతా నాలుగు దిక్కులు తిరిగి కొన్ని వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి చిన్న పెద్ద తేడా లేకుండా ప్రేమను పంచిన నాయకుడు రాహుల్ గాంధి అని కొనియాడారు. ఆయన జన్మదిన సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు వృద్ధులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, సొసైటీ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, వెలిదె వెంకటేశ్వర్లు, ఆత్మకూర్ గ్రామ ప్రధాన కార్యదర్శి అల్వాల రవి, తనుగుల సందీప్, ఎండి కాజా, గుండెబోయిన శ్యామ్, బూర రాజేందర్, బరుపట్ల కిరీటి, పెరమండ్ల ఆనందం, వడ్డేపల్లి ప్రసాద్, వడ్డేపల్లి వేణు, గంగినేని సతీష్, మిరియాల కుమార్, రాసమల్ల రామకృష్ణ, గౌని రాజు, కోయిల చక్రపాణి, కుక్కల రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షంతో కూలిన రేకుల ఇల్లు...!

### కాల్ నాయక్ తండాలో చోటుచేసుకున్న సంఘటన



చెన్నారావుపేట జూన్ 19 (సూర్య మేజర్ న్యూస్): వర్షంతో రేకుల ఇల్లు కూలిన సంఘటన మండలంలోని కాల్ నాయక్ తండా గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. ఇదే తండాకు చెం దిన జరుపుల తరోనికి చెందిన రేకుల ఇల్లు మంగళవారం రాత్రి ఉరు ములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షంతో కూలిపోయింది. దీంతో సుమారు రూ.1 లక్ష 50 వేల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితురాలు జరుపుల తరోని వేడుకుంటుంది.

---

# సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం

### గిరిజన ప్రాంతాలలో అవగాహన శిబిరాలు ఏర్పాటు

### వైద్యాధికారి రణధీర్

తాడ్వాయి జూన్ 19మేజర్ న్యూస్ సూర్య : అందరం కలిసికట్టుగా పనిచేసి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దామని వైద్యాధికారి రణధీర్ అన్నారు. బుధవారం ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవంను పురస్కరించుకొని భారత ప్రభుత్వము,రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తంగా ఏర్పరచుకున్న లక్ష్యము సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించాలని,అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు స్థానిక ఆశ్రమ హై స్కూల్లోఏర్పాటు చేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా వస్తుందని,తల్లిదండ్రులలో ఇద్దరికీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లయితే పిల్లలకు వస్తుందని, ఒకవేళ తల్లిదండ్రులలో ఒకరికి సికిల్





సెల్ వ్యాధి ఉండి ఇంకొకరికి లేనట్లయితే 25% వ్యాధి వస్తుందని,సికిల్ సెల్ ఎర్ర రక్తకణము కొడవలి రూపంలో ఉండి, రక్తహీనతకు దారితీస్తుందని, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు రక్తహీనత, కీళ్ల నొప్పులు,తరచుగా జ్వరం చాతి నొప్పి అరుదుగా ఉంటుందని,ఆయాసం వస్తుందని దీనికి చికిత్స సరైన వైద్యము అందుబాటులో లేదని చికిత్సలో భాగంగా హైడ్రాక్స్ యూరియా, రక్తమార్పిడి,మూలగ మార్పిడి,పోలిక్ యాసిడ్ మాత్రలు ఉంటాయని తెలిపారు.సికిల్ సెల్ జబ్బు ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని ,ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవాలని యుక్త వయసు అమ్మాయిలలో ఎక్కువగా ఉంటుందని, వ్యాధి రాకుండా నియంత్రించాలని,ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపించకుండా దీనిని కట్టడి చేయాలని తెలిపారు.గ్రామాలలో వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు రోగనిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, డిపిఎమ్ఓ,ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

---

### నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ

చెన్నారావుపేట జూన్ 19 (సూర్య మేజర్ న్యూస్): నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. నేడు గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలందరికి నట్టల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి జాతీయ నట్టల నివారణ దినోత్సవం సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నట్టలు ఉండటం వలన



ఆకలి మందగించడం, బరువు తగ్గటం, రక్తలేమితో బాధ పడుతున్నారని అన్నారు. దీంతో పిల్లల ఎదుగుదల మీద చాలా ప్రభావం పడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నట్టల మందు తినిపించాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజి మాత్ర, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఏసీపీ,సీఐలు



స్టేషన్ ఘనపూర్, జూన్ 19,మేజర్ న్యూస్ (సూ ర్య): జనగామ జిల్లా నూ తన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్ ను స్టేషన్ ఘన పూర్ ఏసీపీ భీమ్ శర్మ, సీఐ ముస్క రాజు లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## కలెక్టర్‌ను కల్సిన నూతన డిసిపి

జనగామ జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య: జనగాం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ రిజ్వాన్ బాషా షేక్ ను జనగామ వెస్ట్ జోన్ నూతన డీసీపీ రాజమహేంద్ర నాయక్ కలిసారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు పూల మొక్కను అందించారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య



హసన్ పర్తి, జూన్ 19, మేజర్ న్యూస్ :హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని హరిచంద్ర నాయక్ తండ మరియు అర్వపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తి చేసిన పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పూర్తి చేసిన పనులకు వెంటనే చెల్లింపులు కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ జరిగిందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిచంద్ర నాయక్ తండ మరియు అర్వపల్లి లోని ప్రాథమిక పాఠశాలల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు కల్పిస్తున్న ఆహారం మరియు ఇతర విషయాల గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అర్వపల్లి గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి అక్కడ పెంచుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వేదవతి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్.అబ్దుల్ హై, ఎంపీడీవో ప్రవీణ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్ట చర్యలు

### మండల స్పెషల్ ఆఫీసర్ అలేం అప్పయ్య



తాడ్వాయి జూన్ 19మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ ప్రాంతంలోనీ మండలగిరిజన గ్రామాలలో ప్రస్తుత వర్షాకాల సీజన్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సుమన వాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా ప్రస్తుతం వర్షాకాల సీజన్ ప్రారంభం అయినందున పలు గ్రామాలు ముప్పుకు గురయ్యే ప్రమాదం ఉందని దీంతోపాటు ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీకి ఒక కమిటీని ఏర్పాటు చేసి అందులో స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి,పోలీస్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త లతో పాటు ఆ గ్రామస్థాయి ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి విధి నిర్వహణలో ఆప్రముత్తంగా ఉండాలని కోరారు.అంతేకాకుండా ముంపు ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలను జారీ చేయాలని వరదలు వాగులు ఉప్పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించి ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. చెరువులు కుంటలకు మరమ్మతులు చేపట్టాలని వైద్యాధికారులు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 18 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు మండల పంచాయతీ ఆఫీసర్ శ్రీధర్ రావు, వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్, వైద్య శాఖ అధికారి రణధీర్,మండల నోడల్ ఆఫీసర్ కేశవరావు, విద్యుత్ శాఖ ఏఈ వేణు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



చిట్యాల, జూన్ 19, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి నాయకుడు దబ్బెట రమేష్, మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణ సంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, నాయకత్వం కలిగిన వ్యక్తి భారతదేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డం కొమురయ్య, చిలుకల రాయకొమురు, బుర్ర లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్, ఎండి రాజ్ మహమ్మద్, గోపగాని శివ, చిలుముల రాజమౌళి, అల్లం రాజు, బుర్ర మల్లేష్ గౌడ్, క్యాతం మార్కండేయ, రంపీస రవీందర్, ఆరెపల్లి నరసింహరాములు, శనిగరం మహేష్, ఉయ్యాల రమేష్, గుర్రపు నర్సయ్య, సరిగోమ్ముల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురి అవుతున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్

### ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి

### మండల ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందించిన

### ఆదివాసీ నవనిర్మాణ సేన

వెంకటాపురం నూగూరు జూన్ 19 సూర్య మేజర్ న్యూస్ : ముంపుకు గురి



అవుతున్న ఏజెన్సీ గ్రామాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారికి బుధవారం మెమోరాండం అందజేయడం జరిగింది. ఏకన్నా గూడెం గ్రామ ఆదివాసీ మహిళలు ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారిణి స్వర్ణలత , తాహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిడి ఓ రాజేంద్రప్రసాద్,, ఎంపీ ఓ హన్మంత్ లను తహసీల్దార్ కార్యాలయం లో కలిశారు.ప్రతియేటా వానా కాలం సమయం లో ప్రక్కనే ఉన్న గోదావరి ఉప్పొంగి తమ గ్రామాన్ని ముంచు తోందని తెలిపారు. వరద ముంపుకు తమ గ్రామం గురైన ప్రతిసారి తమ గ్రామానికి అనుకోని ఉన్న ఫారెస్ట్ లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో ఏళ్లుగా తల దాసుకుంటున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు . తాముంటున్న స్థలాలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తహసీల్దార్ ను కోరడం జరిగింది. వానాకాలం వచ్చినప్పుడల్లా తమ గ్రామం చుట్టూ గోదావరి నీళ్లు వచ్చి ఇల్లు ముంపుకు గురై ప్రమాద కరమైన పాములు, తేల్లు ఇళ్లలోకి వస్తున్నాయని తమ గోడు వెళ్ళబుచ్చారు.గతంలో వీటి భారిన పడి ఎంతోమంది ప్రాణాలు కొలపయినట్టు మహిళలు అధికారుల ముందు వాపోయారు. రానున్న రోజుల్లో దుమ్ము గూడెం సీతారామ ప్రాజెక్ట్, పోలవరం ప్రాజెక్ట్ లు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని నర్సింహా మూర్తి అన్నారు.



వీటి కారణంగా బ్యాక్ వాటర్ వచ్చి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ గ్రామాలన్నీ నిత్యం ముంపులోనే ఉంటాయని తెలిపారు. రానున్న రోజులలో జరగబోయే ప్రమాదాలను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరినారు. జీఏస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ఏ ఎన్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్, ఏకన్న గూడెం గ్రామ ఆదివాసీ మహిళలు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అమీనాబాద్ ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి



చెన్నారావుపేట జూన్ 19 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీలు ఉన్న సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఈసి, ఎం ఈసి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్థులు ఈ నెల 22 వరకు చివరి తేదీ అని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు పాఠశాలలో ఈ కింది 9849004967, 9703061779, 9948410004 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



గూడూరు జూన్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏపూర్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు కన్నబోయిన వెంకన్న మండల బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పెసర శివ లు కేక్ ను కట్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నవ యువతరానికి ఆదర్శవంతుడు శ్రీ రాహుల్ గాంధీ అని అన్నారు అనంతరం రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ లు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మండల కేంద్రంలోని శివాలయంలో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తండ యాకాంబరం, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, మాజీ సర్పంచ్ ఆవుల అశోక్ కుమార్ యాదవ్,నూకల శ్రీనివాస్, వాంకుడోత్ బాలు, ముంజల యాకయ్య, పంజరబోయిన శ్రీనివాస్, యూత్ నాయకులు బండారి యుగంధర్, మందుల ప్రవీణ్, దానబోయిన మధు, లు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకూడదు

### చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తి

చెన్నారావుపేట జూన్ 19 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకూడదని చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తి అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో డ్రగ్స్ పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలు, జరిగే నష్టాల పై వివరించారు. విద్యార్థులు విద్యార్థి దశలో చదువులపై దృష్టి సారించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత కలెక్టరేట్ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలి



### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 19 (మేజర్ న్యూస్): సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు మండలం బండారుపల్లి పరిధిలో 16 ఎకరాల స్థల విస్తీర్ణంలో 47 కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులలో వేగం పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్ ను, సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడితే బిల్డింగ్ అంతర్గత పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్ నిర్మాణ బ్లూ ప్రింట్ ను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ ఆకృతి, తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల పురోగతి తమకు రోజు వారీగా తెలియజేయాలని, పనులలో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఈ వెంకటరమణ , ఏ ఈ రాకేష్ , ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




పరకాల రూరల్ జూలై 19 మేజర్ న్యూస్: నడికుడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగరాజు అధ్యక్షతన మండలంలోని 13 గ్రామాలకు చెందిన 64 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి.షాదీ ముబారక్.చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేదల ప్రభుత్వమని రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి దోచుక తిన్నారని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేరుస్తారని ఆగస్టు నెలలో రెండు లక్షల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లక్షలు మరియు తులం బంగారం కూడా త్వరలోనే అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారని మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు 2500 ఇవ్వడానికి చర్చలు జరపడం జరుగుచున్నదని తెలియజేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని విడుదలవారీగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవరు అధైర్య పడకూడదని వారికి వచ్చింది నాకు రాలేదు అని చింతించకుండా విడుదలవారీగా వస్తుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మచ్చ అనసూర్య.జడ్పిటిసి సుమలత.రెవిన్యూ ఇన్స్పెక్టర్ హేమా నాయక్. నడి కూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మలహళ్ రావు.పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి.నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి.చాడ తిరుపతిరెడ్డి.ఈర్ల చిన్ని. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం

**గిరిజన ప్రాంతాలలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయండి.**

**పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా,**

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**




ములుగు, సూర్యప్రతినిధి జూన్ 19 (మేజర్ న్యూస్); సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం అని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుదవారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవంను పురస్కరించుకొని భారత ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తంగా ఏర్పరచుకున్న లక్ష్యము 2024 సంవత్సరానికి సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించాడానికి అవగాహన కార్యక్రమము, సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి రాకుండా చూసుకోవాలని, రక్తమార్పిడి లాంటివి చాలా కష్టంగా ఉంటాయని, ఈ వ్యాధితో ఎవ్వరూ చనిపోకూడదని, వ్యాధి వచ్చిన వారికి, నిర్ధారణ జరిగిన వారికి,కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో వైద్య సిబ్బంది డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు, రోగనిర్ధారణ శిబిరాలు



నిర్వహించాలని సూచించారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక వైద్యశాలలో వైద్యులు అలర్ట్ గా ఉండాలని, ఎవరిని కూడా ఇతర జిల్లా ఆసుపత్రి కి రెఫర్ చేయకూడదని, ప్రతి ఒక్కరికి వైద్యము అందించాలని, వైద్యశాలలో డాక్టర్స్ లేరు అను వార్తలు రాకూడదని తెలిపారు. వైద్యులు సమయపాలన పాటించాలని, నాణ్యమైన వైద్య సేవలు గిరిజన ప్రజలకు అందించాలని, అంకిత భావంతో సేవలు అందించినట్లయితే గిరిజనులు వైద్య సిబ్బందిని తమ గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుక్త వయసు అమ్మాయిలలో ఎక్కువగా సికిల్ సెల్ వ్యాధి వస్తుందని, జిల్లాలో 2300 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందికి వచ్చిందని సికిల్ సెల్ వ్యాధి మీద అందరికీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వ్యాధి రాకుండా నియంత్రించాలని, ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపించకుండా కట్టడి చేయాలని తెలిపారు. సికిల్ సెల్ జన్యు పరంగా వస్తుందని, దాన్ని రాకుండా చూసుకోవాలని, నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని, ప్రజలను కోరారు. డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా వస్తుందని, తల్లిదండ్రులలో ఇద్దరికీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లయితే పిల్లలకు వస్తుందని, ఒకవేళ తల్లిదండ్రులలో ఒకరికి సికిల్ సెల్ వ్యాధి ఉండి ఇంకొకరికి లేనట్లయితే 25% వ్యాధి వస్తుందని, లేదా రాకపోవచ్చు అని, సికిల్ సెల్ ఎర్ర రక్తకణము కొడవలి రూపంలో ఉండి, రక్తహీనతకు దారితీస్తుందని, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, రక్తహీనత, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, తరచుగా జ్వరం వస్తుందని, చాతినొప్పి అరుదుగా ఉంటుందని, ఆయాసం వస్తుందని తెలిపారు. చికిత్సలో భాగంగా హైడ్రాక్స్ యూరియా, రక్తమార్పిడి, మూలగ మార్పిడి, పోలిక్ యాసిడ్ మాత్రలు ఉంటాయని తెలిపారు. సికిల్ సెల్ జబ్బు ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని ,ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవాలని, దీనిపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఈ సికిల్ సెల్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలని, ఇద్దరిలో సికిల్ సెల్ ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని, గిరిజనులలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుందని, పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని కోరారు. అనంతరము అక్కడ ఏర్పాటు చేసిన సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్ లో మంత్రి రక్త పరీక్ష నమూనా ఇచ్చి వ్యాధి నిర్దారణ పరీక్షల సెల్ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పి రవీందర్, డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్స్ దుర్గారావు, సంపత్, భాస్కర్, సంపత్ రావు, రాయని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంకరం తండాలో తాగునీటికి ఇబ్బందులు...!

**పైప్ లైన్ లీకేజీకి గురై వృధాగా పోతున్న తాగునీరు**

**పాత పైప్ లైన్ ను తొలగించి నూతన పైప్ లైన్ ను వేయాలి**



చెన్నారావుపేట జూన్ 19 (సూర్య మేజర్ న్యూస్): తాగునీటి కోసం శంకరం తండా గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్దిరోజులుగా నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడంలేదని తండావాసులు తెలిపారు. ప్రత్యామ్నాయంగా గ్రామపంచాయతీ బావి నుండి నల్లాల ద్వారా తాగునీటిని సరఫరా చేయాల్సి ఉండగా గ్రామపంచాయతీ బావి నుండి ఓవర్ హెడ్ ట్యాంకు కు నీటిని సరఫరా చేసే పైప్ లైన్ 6, 7 చోట్ల లీకేజీకి గురయి త్రాగునీరు మొత్తం వృధాగా పోతుందని తెలిపారు. దీంతో తాగునీరు అందక గత నాలుగు రోజులుగా అనేక తంటాలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీలకు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని లీకవుతున్న పాత పైప్ లైన్ ను తొలగించి కొత్త పైప్ లైన్ వేసి నల్లాల బావి నుండి ఓవర్ హెడ్ ట్యాంకుకు నీటిని సరఫరా చేసి నల్లాల ద్వారా తాగునీటిని అందించాలని పలుమార్లు తెలిపినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి శంకరం తండా గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు భూక్య శ్రీనివాస్, గ్రామస్తులు, తండా వాసులు కోరుతున్నారు.






## గుగులోత్ చంటి నాయక్‌కు డాక్టరేట్ ప్రధానం

మరిపెడ,జూన్ 19,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం నీలికుర్తి గ్రామపంచాయతీ శివారులోని భజన తండా గుగులోత్ హర్జ్య నాయక్ కాంతమ్మ లా కుమారుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం నుండి డాక్టరేట్ ను సాధించారు. చదువుతోపాటు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఓయూ ప్రెసిడెంట్ గా,గిరిజన కెరటం మాసపత్రికకు తన వంతు సేవలు అందించాడు.ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి (ఐ సి ఎస్ ఎస్ ఆర్ డైరెక్టర్ )పర్యవేక్షణలో ఇంపాక్ట్ అఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ జీఎస్టీ ఆన్ ఇండియన్ ఎకానమీ ఇన్ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ లభించింది.టీజీ సెట్ అండ్ యూజీసీ నెట్ జె అర్ ఎఫ్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ అర్థశాస్త్రం డాక్టరేట్ సాధించారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నర్సింహులపేట జూన్ 19 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు. బుధవారం మండల కేంద్రంలో సెంటర్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం వృద్ధులకు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో మార్పు రావాలంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమని వారన్నారు. మతోన్మాద శక్తులను తట్టుకొని దేశాన్ని కాపాడుకునే బాధ్యత రాహుల్ గాంధీ పైన ఉన్నదని వారు తెలిపారు. స్వార్థం లేని రాజకీయాలకు రాహుల్ కుటుంబం నిదర్శనమని దేశంలో ఎంతోమందిని రాజకీయ నాయకులుగా,ముఖ్యమంత్రులుగా ఉన్నత స్థానంలో కులమత బేధాలు లేకుండా నిలబెట్టిన కుటుంబ వారసత్వాన్ని మనం కాపాడుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధి బాగుపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్ తోట సురేష్ వెంకన్న ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్ వివిధ గ్రామ పార్టీ శ్రీనివాస్ అధ్యక్షులు ఉప్పలయ్య రామకృష్ణ మల్లయ్య వెంకన్న రమేష్ ఐలయ్య మధుకర్ రెడ్డి అనిల్ కుమార్ సురేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కాస యకన్నా ఉపేందర్ గౌడ్ కొంపెల్లి యాకాన్న యాదగిరి సోమన్న అనిల్ కుమార్ యాదవ్ శ్రీను రాజు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల అభివృద్ధి పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ టౌన్ , జూన్ 19, మేజర్ న్యూస్: అమ్మ ఆదర్శ పాఠశాల ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని శివనగర్ , లక్ష్మీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యత తో సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం పాఠశాలలలో విద్యార్థులకు అందించిన ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా విద్య అభ్యసిస్తున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రూ. 24 కోట్ల వ్యయంతో సుమారు 556 ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో కొన్ని పూర్తి కాగా, తుది దశలో ఉన్నా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు అందజేయడం జరిగిందని, మహిళా సంఘాల చే కుట్టిన ఏకరూప దుస్తులను పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి డిఈఓ వాసంతి, ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రాధానోపాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



దుగ్గొండి, జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య: దుగ్గొండి మండలంలోని గిర్ని బావి గ్రామ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సంపేట డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల.బాబు, నర్సంపేట డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నునావత్ జయరాం నాయక్ , దుగ్గొండి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర ధంజా నాయక్. బొమ్మినేని భరత్ రెడ్డి, సుక్నే నాగరాజు తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా

# పిల్లలకు పోషకాహారం అందజేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్19,మేజర్ న్యూస్(సూర్య): అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భినీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ అధికారి, సి.డి.పి.ఓ లు, సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలని అన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. శారీరక, మా నసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్స్ యాక్టివిటీస్లో పిల్లలు ఆట పాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. అంగన్వాడీకేంద్రాల్లో పంపిణీ చేసే కోడిగుడ్లు నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవాలని తెలిపారు. పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ





కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలాఅవగాహనకల్పించాలని టీచర్లకు సూచించారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలను తెలియజేయాలని తెలిపారు.ఎస్ఏఎం,ఎం ఏఎం పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షక ణ తో ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షక ణ తో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరొాచరాదని, ప్రతి ఒక్క అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీలు నిర్వహించాలని, అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సి.డి.పి.ఓ.లు, అంగన్ వాడీ సూపర్వైజర్స్, పాల్గొన్నారు.

# కాళేశ్వరం అత్యాచార ఘటనపై పోలీసుల సమగ్ర విచారణ

### ఎస్. ఐ భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వత తొలగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన మల్టీజోన్ - 1 ఐజి ఏ.వి రంగనాథ్

### ఘటనపై ప్రకటన విడుదల చేసిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 19 మేజర్ న్యూస్: మహిళా పోలీస్ కానిస్టేబుల్ పై లైంగిక దాడులకు పాల్పడినందు గాను కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఏ. వి.రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అత్యాచార ఘటనపై జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. పూర్తి వివరాలు వెల్లడించారు.కాళేశ్వరం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న పీ.వీ.ఎస్ భవాని సేన్ , పాత కాళేశ్వరం పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లో 2 అంతస్తులో నివాసం ఉంటున్నాడు, అదే పాత కాళే శ్వరం పిఎస్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో మహిళ హెడ్ కానిస్టేబుల్ నివాసం ఉంటున్నారు. పాత కాళేశ్వరం పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లక్ష్మి పంప్ హౌస్ వద్ద ఉంది. ఈనెల 15 న సుమారు రాత్రి 10 గంటలకు బాధిత మహిళా హెడ్ కానిస్టేబుల్ తన విధులను ముగించుకొని తన నివాసమైన పాత కాలేశ్వరం పోలీస్ స్టేషన్ లోని ఇంట్లోకి చేరుకొని నిద్రకు ఉపక్రమించింది. అదే రోజు సుమారు రాత్రి ఒంటిగంట సమయంలో అదే భవనంలో 2 వ అంతస్తులో నివాసం ఉంటున్న కాళేశ్వరం ఎస్సై పి.వి.ఎస్ భవాని సేన్ అక్రమంగా కిటికీలోంచి మహిళా హెడ్ కానిస్టేబుల్ గదిలోకి చొరబడి, బాధిత మహిళ హెడ్ కానిస్టేబుల్ పై అత్యాచారానికి యత్నించాడు. నిద్రలోంచి మేల్కొన్న బాధితురాలు ఎస్సైని ప్రతిఘటించింది, అయినప్పటికీ వినకుండా తన సర్వీస్ రివాల్వర్ తో బాధితురాన్ని బెదిరించి ఆమెను గాయపరిచి, అత్యాచారానికి పాల్పడి, అదే రోజు రాత్రి 2:15 లకు బాధితురాలి గది నుంచి బయటికి వెళుతూ అత్యాచార విషయం బయటకు చెబితే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బాధిత మహిళా హెడ్ కానిస్టేబుల్ ను ఎస్సై భవానిసేన్ బెదిరించాడు.అలాగే సుమారు 20 రోజుల క్రితం మహిళా హెడ్ కానిస్టేబుల్ తోఎలాగైనా శారీరకంగా కలవాలని వక్రబుద్ధితో రాత్రి 10 గంటలకు పాత కాళేశ్వరం పి.ఎస్ బిల్డింగ్ లో బాధిత మహిళా కానిస్టేబుల్ కు ఎస్సై భవాని సేన్ ఫోన్ చేసి తన కాలు స్లీప్ అయ్యి జారిపడ్డానని, కాలికి గాయం అయిందని, తన గదికి రావాలని అభ్యర్థించగా వెంటనే బాధితురాలు ఎస్ఐ గదిలోకి వెళ్ళింది దీంతో ఇదే అదునుగా భావించిన నిందితుడయిన ఎస్సై ఆమెను లైంగికంగా ప్రలోభ పెట్టడంతో, ఎస్సై ఉద్దేశాన్ని గుర్తించిన బాధితురాలు అతని తోసివేసి తన గదిలోకి పరిగెట్టుకుంటూ వెళ్లి డోర్లు వేసుకుంది. అనంతరం ఈ లైంగిక వేధింపుల నుంచి తప్పించుకునేందుకు



బాధితురాలు కాళేశ్వరం గ్రామం లో అద్దెగది కోసం వెతుకుతున్న క్రమంలో కమ ఈ నెల 15 రాత్రి ఒంటిగంటకు బాధితురాలుపై ఎస్సై భవాని సేన్ అత్యాచారం చేశాడు.ఈ ఘటనపై బాధిత మహిళ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కాళేశ్వరం పోలీసు స్టేషన్ లో ఖ/ఖి 449, 376 (2))(ౡ) (ఛ) 324, ,506, ఐ.పి.సి కింద ఎస్ఐకి వ్యతిరేకంగా కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా భూపాలపల్లి ఎస్ డి పి ఓ సంపత్ రావును జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నియమించారు, అత్యాచార ఘటన పై విచారణ జరిపి ఆరోపణలు నిజమని తేలడంతో బాధిత మహిళను మెడికల్ ఎగ్జామినేషన్ కోసం ఆసుపత్రికి తరలించారు. అలాగే ఎస్సై భవాని సేన్ వద్ద ఉన్న సర్వీస్ రివాల్వర్ పది బుల్లెట్లు స్వాధీనం చేసుకున్న డిఎస్పి బృందం, బుధవారం ఉదయం కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ను అరెస్టు చేసి, భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ అడిషనల్ కోర్టు ఎదుట హాజరు పరిచారు. నిందితుడు భవాని సేన్ గతంలో 2002 జూన్ 22న ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పని చేస్తున్న సమయంలో పోలీసు ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతికి మెటీరియల్ ఇప్పిస్తానని ఆఫీసుకు పిలిపించి, ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడగా, యువతి ఫిర్యాదు మేరకు అదే రెబ్బెన పి.ఎస్ లో 354 -ౄ ఐౖఐ సెక్షన్ ప్రకారం కేసు నమోదు అవ్వగా ఉన్నతాధికారులు విచారణ జరిపి, ఎస్సై భవాని సేన్ ను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆ కేసు ఆసిఫాబాద్ కోర్టులో ట్రయల్ ఉంది. కాళేశ్వరం మహిళా హెడ్ కానిస్టేబుల్ అత్యాచార ఘటనపై చట్టపరమైన చర్యలకై మల్టీజోన్ - 1 ఐజి ఏ.వి రంగనాథ్ ఐపీఎస్ కు ఎస్పీ కిరణ్ ఖరే సమగ్ర నివేదిక పంపగా, సదరు ఎస్. ఐ తన హోదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్ల పై లైంగిక దాడులకు పాల్పడినట్లుగా ఆరోపణలు రావడంతో పాటు ఎస్.ఐ తరుచుగా లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట దిగజార్చే విధంగా వుండడంతో ఎస్. ఐ పై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్. ఐ భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుండి శాశ్వతంగా తొలగిస్తునట్లుగా మల్టీ 1జోన్ ఐజీ ఏ. వి. రంగనాథ్ వెల్లడించారు.